క్లుప్తంగా

నేడు పాన్‌గల్‌కు మంత్రి, ఎంపీ రాక

పాన్‌గల్: మండల కేంద్రం పాన్‌గల్‌లో శనివారం నిర్వహించే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాజన సభ సమావేశానికి రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్‌కర్నూల్ పార్లమెంటు సభ్యులు డా.మల్లురవి, డీసీసీబీ చైర్మన్ మామిళ్లపల్లి హాజరవుతున్నట్లు సీఈఓ భాస్కర్‌గౌడు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మహాజన సమావేశానికి సంఘం డైరెక్టర్లు, మండల ప్రజా ప్రతినిధులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలన్నారు.

క్రీడా దుస్తుల వితరణ



మదనాపురం: మండలంలోని దుప్పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దుప్పల్లి విద్యార్థులకు గ్రామానికి చెందిన మహేందర్‌గౌడ్ ఉపాధ్యాయులు రూ.10 వేలతో 30 జతల క్రీడా దుస్తులను శుక్రవారం వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పాఠశాలలో చదివి ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ చదివిన సమయంలో కబడ్డీ పోటీల్లో జిల్లా స్థాయిలో పాల్గొని పాఠశాలకు ఎన్నో బహుమతులు తీసుకొచ్చామన్నారు. నాటి పాఠశాల జ్ఞాపకాలను గుర్తుగా బహూకరించామన్నారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో హెచ్‌ఎం లక్ష్మీనారాయణ గుప్త,తదితరులు ఉన్నారు.

శ్రీరంగాపురం ఎస్‌ఐగా రామకృష్ణ



వనపర్తి రూరల్: శ్రీ రంగాపురం ఎస్‌ఐగా ఎం రామకృష్ణ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎస్‌ఐగా విధులు నిర్వహిస్తున్న వెంకటేశ్వర్లు వీఆర్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతన ఎస్‌ఐ మాట్లాడుతూ శ్రీ రంగాపురం మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు.

గౌడ సంఘం మండల కార్యవర్గం

వీపనగండ్ల: మండలంలోని కల్వరాళ్ల గౌడ సంఘాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రవీందర్‌గౌడ్, ఉపాధ్యక్షుడిగా రమేష్‌గౌడ్, అయ్యన్న గౌడ్, ప్రధాన కార్యదర్శిగా కె రామన్‌గౌడ్, భాస్కర్‌గౌడ్, యాదగిరిగౌడ్, కార్యదర్శిగా సత్యనారాయణగౌడ్, రాజుగౌడ్, కోశాధికారిగా శ్రీనివాస్‌గౌడ్, దర్గయ్య గౌడ్, కార్యవర్గ సభ్యులుగా నాగేంద్రంగౌడ్, రామన్‌గౌడ్, రవిందర్‌గౌడ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నేడు మహాజన సభ సమావేశం

కొత్తకోట రూరల్: మండలంలోని పామాపురం ప్రాథమిక వ్యవసాయ సంఘం(పీఏసీఎస్) వారు అర్ధవార్షిక సర్వసభ్య సమావేశం శనివారం విలియంకొండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు పీఏసీఎస్ అధ్యక్షులు వాసుదేవారెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు పీఏసీఎస్ సీఈఓ రాఘవేంద్రరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024 ఏప్రిల్ 1నుంచి సెప్టెంబర్ 30వ వరకు జమ, ఖర్చుల ఆమోదంపై, అక్టోబర్ 1నుంచి 2025 మార్చి 31వరకు అంచనా బడ్జెట్, అప్పరాల గోదాం నిర్మాణ పనులపై యంబీ రికార్డు ప్రకారం నిధుల మంజూరుపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు. పీఏసీఎస్ సభ్యులు, రైతులు సకాలంలో హాజరై సమావేశం విజయవంతం చేయాలని కోరారు.

దరఖాస్తుల స్వీకరణ



పాన్‌గల్: మండల కేంద్రంలోని రైతు వేదికలో రుణమాఫీ వర్తించని రైతుల నుంచి దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతోందని ఏఓ, నోడల్‌అధికారి సాజిద్‌రహమాన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత ఉన్నా, సాంకేతిక కారణాలతో మాఫీ వర్తించని రైతుల దరఖాస్తుల స్వీకరణతో పాటు రూ.2 లక్షలకు పైబడి అప్పు ఉన్న వారి అనుమానాలను, కుటుంబ నిర్ధారణకు సంబంధించిన ఫొటోల స్వీకరించారు.

తహసీల్దార్‌గా రవికుమార్

అమరచింత: తహసీల్దార్‌గా రవికుమార్ శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన రమేష్‌రెడ్డి వనపర్తి తహసీల్దార్‌గా బదిలీపై వెళ్లారు. డీటీగా అచ్చంపేటలో విధులు నిర్వహిస్తున్న రవికుమార్‌ను అమరచింత తహసీల్దార్‌గా బదిలీ చేయడంతో శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు.

కార్మికులు ఆరోగ్యంగా ఉండాలి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి
- పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు, బీమా



వనపర్తిలో వైద్య పరీక్షలను పరిశీలిస్తున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి, అడిషనల్ కలెక్టర్

వనపర్తిటౌన్: మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే జిల్లాను అందంగా, ఆకర్షణీయంగా ఉంచుతారని, వారు లేకపోతే ప్రజలు చెత్తాచెదారం మధ్య నివసించాల్సి వస్తుందని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. ఈ మేరకు శుక్రవారం స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేసి 162 మంది కార్మికులకు వైద్య పరీక్షలు, సురక్ష యోజన బీమా పాలసీ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య పరీక్షలు చేసిన కార్మికుల రిపోర్ట్‌లు వచ్చాక అవసరమైన వైద్య సేవలు ఉచితంగా అందిస్తామన్నారు. పారిశుద్ధ్య కార్మికులందరూ జీవన జ్యోతి, సురక్ష యోజన బీమా పాలసీలు చేయించుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో, గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులందరూ వైద్య పరీక్షలు చేయించుకొని, బీమా పాలసీ సద్వినియోగం చేసుకోవాలన్నారు. సంవత్సరానికి రూ.350 కట్టడం ద్వారా కార్మికునికి బీమా సౌకర్యం కల్పించినట్లు అవుతుందన్నారు. అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులందరికీ ఆరోగ్య విషయమైన వ్యక్తిగత పుస్తకం ఇస్తామని, తద్వారా కార్మికునికి ఎప్పుడు ఏ ఆరోగ్య సమస్య వచ్చినా సులువుగా వైద్యం చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. మున్సిపల్ చైర్మన్ మహేష్ మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పూర్ణ చందర్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, అధికారులు, కౌన్సిలర్‌లు, సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

యూఎన్‌ఏ అనుసంధానం చేసుకోవాలి

ప్రతి కార్మికుడు తమ పీఎఫ్‌కు యూఎన్‌ఏ నంబర్‌ను అనుసంధానం చేసుకోవాలని పీఎఫ్ నోడల్ అధికారి బబుల్ నాథ్‌నాయక్ అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో పీఎఫ్ మాదాపూర్ ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో పింఛన్‌లు, ఆధార్, పాన్ అనుసంధానం, ఇన్సూరెన్స్ సమస్యలపై కార్మికులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిబ్బంది త్రినాథ్, తదితరులు పాల్గొన్నారు.

పనులు త్వరగా పూర్తి చేయాలి: కలెక్టర్

వనపర్తి రూరల్: అమ్మ ఆదర్శ పాఠశాల పనులను నాణ్యతగా చేస్తూ త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. డ్రై డే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా మండలంలోని అంజనగిరిలో పాల్గొన్నారు. గ్రామంలో తిరుగుతూ పారిశుద్ధ్య పనులు పరిశీలించారు. ప్రాథమిక పాఠశాలను సందర్శించి తరగతి గదులను పరిశీలిచారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాఘవ, అధికారులు పాల్గొన్నారు.

ఆత్మకూర్: సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలని, పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని మండల ప్రత్యేకాధికారి బీరం సుబ్బారెడ్డి, ఎంపీడీఓ సుజాత, ఎంపీఓ శ్రీరాంరెడ్డి అన్నారు. ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా మండలంలోని గ్రామాల్లో ముమ్మరంగా పారుశుధ్య కార్యక్రమాలను చేపట్టారు.

ఆత్మకూర్‌లోని 1 వవార్డులో కౌన్సిలర్ చెన్నయ్య ఆధ్వర్యంలో డ్రైడే నిర్వహించారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ గాయత్రి, వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, కమిషనర్ నాగరాజు, కౌన్సిలర్లు ఉన్నారు.

విద్యార్థులకు ప్రశంసాపత్రాలు పంపిణీ

స్వచ్ఛత హీ సేవ కార్యక్రమయంలో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన చిత్రలేఖనం, వ్యాసరచన. ఉపన్యాస పోటీల్లో ప్రతిభ కనబర్చిన శ్రీవాణి ఉన్నతపాఠశాల విద్యార్థులకు మున్సిపాలిటీ కార్యాలయంలో ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు.

వనపర్తి రూరల్: జిల్లా కేంద్రంలోని ప్రగతి ఐటీఐ కాలేజీలో స్వచ్ఛత హీ సేవ జేఎస్ఆర్ రాములు ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ నిర్వాహకులు సతీష్‌రాజ్ మాట్లాడారు. కార్యక్రమంలో ఐటీ ప్రిన్సిపల్ రమేష్, మహిమరాజు, కిరణ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోట రూరల్: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ ప్రత్యేక అధికారి స్వరణ్‌సింగ్ అన్నారు. 15వ వార్డులో డ్రైడే పనులను ప్రత్యేక అధికారి పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపాల్ సిబ్బంది శ్రీధర్, వెంకటయ్య, వార్డు ఆఫీసర్లు, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్స్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

అమరచింత: పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉంటారని, మున్సిపల్‌కు ప్రజలు సహకరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ అన్నారు. పట్టణంలోని కాలనీల్లో పర్యటించి పారిశుద్ధ్య పనులు మున్సిపల్ కార్మికులతో చేయించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నురుల్‌నదీం, ఆరోగ్య శాఖ సిబ్బంది, మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



కొత్తకోటలో డ్రై డే పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ ప్రత్యేక అధికారి స్వరణ్‌సింగ్



వనపర్తి ఐటీఐ కాలేజీలో అవగాహన కల్పిస్తున్న జేఎస్ఆర్ ఫౌండేషన్ నిర్వాహకులు



ఆత్మకూర్‌లో పారుశుద్ధ్య కార్యక్రమాల్లో చైర్‌పర్సన్ గాయత్రి, అధికారులు

కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి



ఆత్మకూర్‌లో కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళులర్పిస్తున్న అధ్యాపకులు

ఆత్మకూర్: తెలంగాణ ఉద్యమకారుడు కొండాలక్ష్మణ్ బాపూజీ 109వ జయంతిని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ గోపాల్ మాట్లాడారు. కార్యక్రమంలో అధ్యాపకులు వెంకటేశ్వర్‌రెడ్డి, షకీల్‌అహ్మద్, చక్రపాణిరెడ్డి, శ్రీనివాసులు, రామకృష్ణ, గిరిధర్, లతశ్రీ, రామేశ్వరి, సునిత, రవికుమార్, బాలరాజు, రాఘవేందర్, అంజలన్న, విద్యార్థులు పాల్గొన్నారు.

వనపర్తిటౌన్: నిజాం ప్రభుత్వంపై పోరాటం చేసిన పోరాట యోధుల్లో ఒకరైన పోరాట యోధుడు లక్ష్మణ్ బాపూజీ చేసిన పోరాటాలు మరువలేనివని, మహనీయుల స్ఫూర్తి వేదిక రాష్ట్ర చైర్మన్ రాజారామ్‌ప్రకాశ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ, జయంతిని మహనీయుల స్ఫూర్తి వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా అధ్యక్షుడు వీరపాగ రామకృష్ణ బాపూజీ చేసిన పోరాటాలను గుర్తుచేశారు. కార్యక్రమంలో కవులు గిరిరాజాచారి, నరసింహా శర్మ, బాలేమియా, యోసోఫ్, పరమేశ్వరచారి, మాధవ చారి, సత్యం చారి, రమేష్, ధర్మ సమాజ్ పార్టీ నాయకులు సుధాకర్, అశోక్, ఈశ్వర్, కురుమన్న, నాగరాజు, చిన్న రాములు, నరేష్, ఎల్లస్వామి, తరుణ్, శశి, వికాస్, శ్రీను, కిరణ్, రాములు, రాము, లక్ష్మణ్, కిరణ్ పాల్గొన్నారు.



వనపర్తి పాలిటెక్నిక్ కళాశాలలో..



కొత్తకోటలో..

కొత్తకోట: తెలంగాణ పోరాటయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ రేపటి తరానికి ఆదర్శమని మున్సిపాల్ చైర్‌పర్సన్ పి.సుఖేశిని అన్నారు. ఆయన చిత్రపటానికి మున్సిపల్ కార్యాలయంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపాల్ మేనేజర్ రవిందర్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ జయమ్మ, కో అప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

వివాహిత అదృశ్యం

గోపాల్‌పేట: వివాహిత అదృశ్యమైన సంఘటన గోపాల్‌పేట మండలంలోని తాడిపర్తిలో శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్‌ఐ హరిప్రసాద్ కథనం మేరకు.. తాడిపర్తి గ్రామానికి చెందిన మచ్చుమారి నాగశేశి, అంజలి భార్యాభర్తలు. కూలీ పనులు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. జనవరి 5, 2024న అంజలి ఇంట్లో గొడవపడి ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయింది. అప్పటి నుంచి ఇంటికి తిరిగి రాలేదు. చుట్టుపక్కల, బంధువుల దగ్గర వెతికినా ఆచూకీ లభించ లేదు. దీంతో శుక్రవారం ఆమె భర్త ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఏకాగ్రతతో చదివితే విజయం తథ్యం

గద్వాలటౌన్: విద్యార్థులు ఏకాగ్రతతో చదివితే పరీక్షలలో విజయం సాధించవచ్చని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ షేక్ కలందర్ బాషా పేర్కొన్నారు. శుక్రవారం డిగ్రీ కళాశాలలోని బీఎస్సీ లైఫ్ సైన్స్ ఫైనల్ ఇయర్ విద్యార్థులు మొదటి సంవత్సరం విద్యార్థులకు వెల్‌కం పార్టీ ఏర్పాటు చేశారు. విద్యార్థులు ఉన్నతస్థానంలో ఉండాలనే లక్ష్యాలను నిర్దేశించుకొని పట్టుదలతో సాధించాలన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ చంద్రమోహన్, పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ షేక్ కలందర్ బాషా

నిల్వ నీటితోనే రోగాలు



పాన్‌గల్ మండలం కదిరెపాడులో నిల్వ నీటిని పరిశీలిస్తున్న వైద్య సిబ్బంది

పాన్‌గల్: నిల్వ నీటితో దోమలు వృద్ధి చెంది రోగాలు సంభవిస్తాయని ఏఎన్‌ఎం సుమిత్ర తెలిపారు. శుక్రవారం డ్రై డేలో భాగంగా మండలంలోని కదిరెపాడులో ఆమె పలు కాలనీల్లో పర్యటించి వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత, నిల్వ నీటిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కాలనీల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, నిల్వ నీటిని వారానికి ఒక్కసారి పారబోస్తూ నూతన నీటిని పట్టుకోవాలన్నారు. దోమల వృద్ధితో సంభవించే రోగాలు, నివారణ చర్యలు పాటించాలని గ్రామస్తులకు వివరించారు. కార్యక్రమంలో ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

'ప్రశస్త్' యాప్‌పై అవగాహన



పాన్‌గల్ సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ శ్రీనివాసులు

పాన్‌గల్: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ప్రశస్త యాప్‌పై శుక్రవారం ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీనివాసులు మాట్లాడారు. పాఠశాల స్థాయిలోనే విద్యార్థుల వైకల్యాన్ని గుర్తించి అవసరమైన చికిత్స అందిస్తే, వారు సాధారణ విద్యార్థుల మాదిరి బోధనలో చురుకుగా పాల్గొని జీవితంలో ముందుకు వెళ్తారన్నారు. మండలంలోని అన్ని పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని పాఠశాల యూడైస్ కోడ్, ఈమెయిల్‌తో లాగిన్ అవ్వాలని సూచించారు. యాప్ ద్వారా ప్రతి ఒక్కరిని స్క్రీనింగ్ చేసి వైకల్యాన్ని గుర్తించాలన్నారు. ఆయా అంశాలపై ఆర్పీ అవగాహన కల్పించారు. సమావేశంలో కాంప్లెక్స్ హెచ్‌ఎంలు, ఆర్పీ అక్బర్, సీఆర్పీ గోవింద్, ఐఆర్పీ కేశవులు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాస్ఫూర్తిని ప్రదర్శిస్తేనే ఉత్తమంగా రాణిస్తారు



క్రీడాకారులతో మాట్లాడుతున్న ఎంఈఓ నర్సింహ

వీపనగండ్ల: క్రీడల్లో పాల్గొనే వారు క్రీడాస్ఫూర్తిని ప్రదర్శిస్తే రాష్ట్ర స్థాయి క్రీడల్లో రాణిస్తారని మండల విద్యాధికారి నర్సింహ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎస్‌జీఎఫ్ పాఠశాల స్థాయి క్రీడలను ఆయన ప్రారంభించారు. మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. క్రీడల నిర్వాహణ కోసం మండలం రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు ఎత్తం కృష్ణయ్య, జూపల్లి అరుణ్‌లు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారికి క్రీడల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు, పీఈటీలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎం భానుప్రకాశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విధులను నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు



సిబ్బందితో మాట్లాడుతున్న తహసీల్దార్ చాంద్‌పాషా

ఆత్మకూర్: రెవెన్యూ సిబ్బంది విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని, నిత్యం అందుబాటులో ఉంటూ కార్యాలయానికి వచ్చే వారికి న్యాయం చేయాలని తహసీల్దార్ చాంద్‌పాషా అన్నారు. శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ చాంద్‌పాష సిబ్బందితో సమావేశమై మాట్లాడారు. అనంతరం తహసీల్దార్‌ను సిబ్బంది సత్కరించారు. కార్యక్రమంలో డీటీ ప్రసాద్, ఆర్‌ఐ ఆసీఫ్, సీనియర్ అసిస్టెంట్ నాగేంద్రప్రసాద్, జూనియర్ అసిస్టెంట్లు చంద్రశేఖర్, రాము, మహిమూద్, నారాయణ, పరశురాం, సంపత్, నయ్యూం, హరీష్, సిబ్బంది ఉన్నారు.

ఎస్సీ హాస్టల్‌ను పరిశీలించిన లార్వా టీం

మదనాపురం: మండలంలోని ఎస్సీ బాలుర హాస్టల్‌ను శుక్రవారం జిల్లా ఏఎల్ఓ టీం సందర్శించి యాంటీ లార్వాస్ ఆపరేషన్ నిర్వహించారు. దోమల నివారణ కోసం పైత్రీం స్ప్రే చేశారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశు భ్రత పరిసరాల విషయంలో నిర్లక్ష్యం చేయకుండా పాటించాలని సూచించారు. కార్యక్రమంలో వార్డెన్ జె బెనర్జీ క్యాడర్ హెల్త్ అసిస్టెంట్స్ గంధం రాజు, గోపాల్ రెడ్డి, మధు బాబు, సాయన్న, రాజశేఖర్ రెడ్డి, లక్ష్మణ్, సతీష్, తిరుపతయ్య, శాంతి భూషణ్, సురేష్‌గౌడ్ పాల్గొన్నారు.



మదనాపురం ఎస్సీ హాస్టల్‌లో లో స్ప్రే చేస్తున్న సిబ్బంది

ముమ్మరంగా బీజేపీ సభ్యత్వ నమోదు



అల్వాలలో సభ్యత్వ నమోదులో పాల్గొన్న బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నయ్య

కొత్తకోట రూరల్: పెద్దమందడి మండలంలోని అల్వాల గ్రామంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు తిరుపతయ్య, కన్వీనర్ విష్ణువర్ధన్, యాదయ్య, రాంరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, కృష్ణకుమార్, సుదర్శన్‌రెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి, ఉదయ్‌కుమార్, పురుషోత్తం, తిరుపతియాదవ్, శివ, వంశీ, రాజు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు నెరవేర్చండి

గోపాల్‌పేట: అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ నేతలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రఘురామారావు, నాయకులు అన్నారు. శుక్రవారం రేవల్లి మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ పది నెలలు గడిచినా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రైతు భరోసా, రూపాయలు, రెండు లక్షల రుణమాఫీ ఇవ్వలేదన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో అమలు చేసిన పథకాలను కొనసాగిస్తున్నారు తప్పా కొత్త పథకాలు అమలు చేయడం లేదన్నారు. రేవల్లి బస్టాండు నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ లక్ష్మీదేవికి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సేనాపతి, జెడ్పీటీసీ సభ్యుడు భీమయ్య, నాయకులు శివరాంరెడ్డి, మాజీ సర్పంచులు రమేష్‌యాదవ్, సునీల్‌కుమార్, జగదీశ్, తిరుపతి, మాజీ ఎంపీటీసీలు కుర్మతిరెడ్డి, శ్రీశైలం, ఖాజా, శంకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్ లక్ష్మీదేవికి వినతిపత్రం అందిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

తహసీల్దార్, ఎంఈఓలకు సన్మానం



ఖిల్లాఘనపురంలో తహసీల్దార్ సుగుణను సన్మానిస్తున్న నాయకులు

ఖిల్లాఘనపురం: మండలంలో నూతన తహసీల్దార్ సుగుణ, నూతన ఎంఈఓ జయశంకర్‌లను శుక్రవారం పలువురు నాయకులు ఘనంగా సన్మానించారు. ఖిల్లాఘనపురం గ్రామానికి చెందిన ఆగారం ప్రకాష్ ఆధ్వర్యంలో శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల ప్రజలకు రెవెన్యూ పరమైన సమస్యలను తహసీల్దార్, విద్యాపరమైన సమస్యలను ఎంఈఓ పరిష్కరించేందుకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ పరమేశ్వర్, జిల్లా వికలాంగుల సంఘం అధ్యక్షులు రమేష్, యాదయ్య, మునగాల బాబు, శ్రీను, బాల్‌రాజ్, చిట్యాల లింగస్వామి, అజీమ్, ఎల్లగౌడు, లచ్చిరెడ్డి, రవినాయక్, గౌస్, ముజాహిద్, పాష, మాసయ్యగౌడు, గణేష్, రాజేందర్‌గౌడు, రాంచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

అడిషనల్ కలెక్టర్‌కు వినతి

వనపర్తిటౌన్: 15 ఏళ్లుగా మున్సిపల్ అధికారులు వసూలు చేసిన నల్లా బిల్లులను కంప్యూటర్‌లో నమోదు చేయకుండా అధికారులు చేసిన తప్పిదానికి ప్రజలు రెండు సార్లు బిల్లులు వసూలు చేస్తున్నారని సీపీఎం కార్యదర్శి పుట్ట ఆంజనేయులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు మున్సిపల్ కార్యాలయం ఎదుట సీపీఎం నాయకులు అడిషనల్ కలెక్టర్‌కు సంచిత్ గంగ్వార్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు సమస్యను త్వరతగతిన పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు పరమేశ్వర చారి, గంధం మదన్, నందిమల్ల రాములు, జి. బాలస్వామి, రాబర్ట్, రత్నయయ, ఎం. మన్యం, తదితరులు పాల్గొన్నారు.



అడిషనల్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

రేవల్లిలో యథేచ్ఛగా ఫిల్టర్ ఇసుక దందా

గోపాల్‌పేట: రేవల్లి మండలంలో ఫిల్టర్ ఇసుకదందా విచ్చలవిడిగా కొనసాగుతోంది. మండలంలోని కేశంపేట పాతతండా, కొత్తతండా సమీపంలో పగటి పూటనే మట్టిని ఫిల్టర్ చేసి ఇసుకగా మార్చుతున్నారు. మార్చిన అనంతరం చుట్టుపక్కల గ్రామాలకు విక్రయించి లాభాలు గడిస్తున్నారు. పగటిపూట మట్టిని ఫిల్టర్ చేస్తున్నా పోలీసులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. శుక్రవారం మధ్యాహ్నం సమయంలో కేశంపేట పాతతండా వద్ద బీటీరోడ్డుకు సమీపంలోనే ట్రాక్టర్‌లో మట్టిపోసి ఫిల్టర్ చేస్తుండగా 'సాక్షి' అక్కడికి వెళ్లింది. ఫిల్టర్ ఇసుక తయారిపై ఆరా తీసింది. బతుకు దెరువు కోసం ఇసుక ఫిల్టర్ చేస్తున్నట్లు వారు సమాధానమిచ్చారు. ఈ విషయం రేవల్లి ఎస్‌ఐ రాము దృష్టికి తీసుకెళ్లగా, మండలంలో అనుమతి లేకుండా ఇసుకను తరలించడం, ఫిల్టర్ చేయడం వంటి పనులు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



కేశంపేట పాతతండా సమీపంలో ట్రాక్టర్‌లో మట్టితో తయారు చేస్తున్న ఫిల్టర్ ఇసుక